నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
యాదాద్రి భువనగిరి
శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు : 12
PAGES

# సీఎం కేసీఆర్ పాలనలోనే సబ్బండ వర్గాల సంక్షేమం



ఆలేరులో గౌడల ఆత్మీయ సమ్మేళనంలో అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, జడ్పీచైర్మన్ సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత భిక్షమయ్యగౌడ్

10లో..

- గీత కార్మికుల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం
- ప్రజా వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి
- బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- ఆలేరులో గౌడ, యాదగిరి గుట్టలో ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం
- బీఆర్ఎస్‌కే ముదిరాజ్ మద్దతు : శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్

ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, స్వరాష్ట్రంలో గౌడ, ముదిరాజ్ ఆత్మగౌరవం పెరిగిందని బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరులో శుక్రవారం గౌడ సంఘం, యాదగిరి గుట్ట మండలం వంగపల్లిలో ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ సర్కారులోనే ముదిరాజ్‌ల జీవితాలు బాగుపడ్డాయని, అంతా సీఎం కేసీఆర్‌కు అండగా ఉంటారని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ తెలిపారు.

*– యాదగిరిగుట్ట/ఆలేరు, నవంబర్ 17*

# పచ్చని ఎవుసంపై కాంగ్రెస్ కడుపు మంట

## సాగుకు 3 గంటల కరెంట్ చాలట!

- 10 హెచ్‌పీ మోటర్లు వాడాలంటున్న రేవంత్‌రెడ్డి
- వ్యవసాయంపై కనీస అవగాహన లేకుండా అహంకార పూరిత వ్యాఖ్యలు
- చిన్న, సన్నకారు రైతులపై భారం మోపే కుట్ర
- ఒక్కో 10హెచ్‌పీ మోటర్‌కు అదనంగా రూ.లక్ష ఖర్చు
- జిల్లా రైతులపై రూ. 350 కోట్లకు పైగా అదనపు భారం
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ వ్యాఖ్యలపై రైతన్నల మండిపాటు

6లో..



**వ్యవసాయానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంట్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న అడ్డగోలు వాదనలపై జిల్లా రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది.** వ్యవసాయ రంగం, దాని అవసరాలు, కరెంట్, భూగర్భ జలాలు, పంపు మోటర్లు, వాటి వాడకం ఇలా ఎందులోనూ కనీసం అవగాహన లేదన్నట్లుగా రేవంత్‌రెడ్డి పూటకో తీరుగా మాట్లాడుతుండడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. ముందు వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలన్న రేవంత్‌రెడ్డి దాన్ని కప్పిపుచ్చుకోవడానికి మరో కొత్త పల్లవి అందుకున్నారు. ప్రస్తుత వ్యవసాయ రంగంలో సాధ్యమే కాని 10హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటర్లు వాడితే మూడు గంటలు చాలదా అని మరో ట్విస్టును ముందుకు తెచ్చారు. వ్యవసాయంలో ఎంత సామర్థ్యం ఉన్న మోటర్లు వినియోగిస్తారు? స్థానికంగా అందుబాటులో ఉన్న భూగర్భ జలాలను బట్టి ఆ నీటిని తోడేందుకు ఎంత సామర్థ్యం గల మోటర్లు వాడాలి? ఇలాంటి విషయాలు అవగాహన లేకుండా రేవంత్‌రెడ్డి తన డొల్లతనాన్ని ప్రదర్శిస్తున్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ విజన్‌తో గాడిలో పడిన వ్యవసాయాన్ని ఆగం చేసేందుకు ఇప్పటి నుంచే రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని రైతులు అనుమానిస్తున్నారు. మూడు గంటల కరెంట్ ఎలా సరిపోతుందని ప్రశ్నిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులు 10హెచ్‌పీ మోటర్ల భారం ఎలా భరిస్తారని నిలదీస్తున్నారు. ఉన్న మోటర్లను పక్కనేసి 10హెచ్‌పీ మోటర్లు వాడాలంటే కనీసం ఒక్కో మోటరుపై ఒక్కో రైతు లక్ష రూపాయల అదనపు భారం మోయాల్సిందే. ఇలా చూస్తే జిల్లాలోనే రైతాంగంపై రూ.350 కోట్లకుపైగా భారం పడనుంది. ఇవన్నీ ఏమీ ఆలోచించని రేవంత్‌రెడ్డి ఉచిత కరెంట్‌పై అడ్డుగోలుగా మాట్లాడడం తగదని రైతులు హెచ్చరిస్తున్నారు.

*– యాదాద్రి భువనగిరి, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ)*

# ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కాళ్లు కడుగుతా..

- నాకు కాంట్రాక్టులు కాదు.. ప్రజలతో కాంటాక్ట్ కావాలి
- రూ.600 కోట్లతో మునుగోడును అభివృద్ధి చేశాం
- మూడు గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్ పార్టీని పాతి పెడుదాం..
- సంస్థాన్ నారాయణపురం మండలంలో బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రచారం

4లో..



సంస్థాన్ నారాయణపురంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిత్రంలో బీఆర్ఎస్ నేత పాల్వాయి స్రవంతి

# కాంగ్రెస్ మాయలో పడి ఆగం కావద్దు

- ఆ పార్టీకి ఓటు వేస్తే కష్టాలు కొని తెచ్చుకోవడమే..
- 24 గంటల కరెంట్ కావాలా.. మూడు గంటల కరెంట్ కావాలా ప్రజలు తేల్చుకోవాలి
- సంక్షేమానికి చిరునామా ముఖ్యమంత్రి కేసీఆర్
- బీబీనగర్ వరకు విస్తరించనున్న మెట్రో ట్రైన్
- చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

3లో..

దశాబ్దాలుగా అధికారంలో ఉన్నా అభివృద్ధి చేయని కాంగ్రెస్ పార్టీ మాయలో పడి మోసపోవద్దని, ఆ పార్టీకి ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకోవడమేనని బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ మండలంలోని పలుగ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పైళ్ల మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో కరెంట్, సాగు, తాగునీటి కోసం అరిగోస పడ్డామని అన్నారు. బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపిస్తే స్థానికంగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తామని, బీబీనగర్ వరకు మెట్రో రైల్ విస్తరణ జరుగుతుందని తెలిపారు.

*– బీబీనగర్, నవంబర్ 17*